అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: అట్రాసిటీ చట్టాలను పటిష్టంగా అమలుపై, సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం పౌర హక్కుల పరిరక్షణ, అత్యాచార నిరోధక చట్టం (పిసిఆర్ అండ్ పిఓఏ యాక్ట్) పై జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీతో ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, నరసన్నపేట పేట శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి తో కలసి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కమిటీ సభ్యులతో సమస్యలపై ఆరా తీశారు. సభ్యులు కొన్ని సమస్యలు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పకడ్బందీగా అమలు జరిగేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించి క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులను సభ్యులు పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అట్రాసిటీ కేసుల పరిష్కారం ఆలస్యం కాకూడదన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ మబుగాం గ్రామంలో ఒక ఎస్సి అభ్యర్థి పై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. అతను వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న అతనిని ఉద్యోగం నుండి తొలగించారు అసమస్యను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ విశ్వ మోహన్ రెడ్డి గత సమావేశంలో అంశాల పై చేపట్టిన పనులు వివరించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పనిముట్లు, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై అడుగడా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, కెఆర్సిసి ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, పలాస ఆర్డిఓ, జిల్లా పంచాయతీ అధికారిణి భారతి సౌజన్య, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారిణి ఇ అనురాధ, లీడ్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు దండాసి రాంబాబు, తోట రాములు, దాసరి తిరుమల రావు, కళింగపట్నం అప్పన్న, గేదెల రమణమూర్తి, బుడుమూరు వెంకట సత్యనారాయణ రాజు, వడ్డీ దళయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మంత్రి అచ్చెన్న ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర -టెక్కలి/కోటబొమ్మాళి: శ్రీ విశ్వావసు నామ సంవత్సర తెలుగు వారి ఉగాది పండుగ వేళ జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమద రాలతో కొత్త వసంతం అందరికీ కోటి సంతోషాలను తీసుకుని రావాలని, సుఖ శాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఉగాదివేళ ..రాష్ట్ర ప్రగతి వ్యవసాయ దారుల జీవితాల్లో ఉన్నతిని తాను మరింతగా ఆకాంక్షిస్తున్నానని, అందరి ఆకాంక్షలకు దర్పణం పట్టే విధంగా, ప్రతిఫలించే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా ప్రగతిలో భాగం అవుతూ.. ఉన్న అధికార వర్గాలకూ ప్రజలకూ ఉగాది వేళ తెలుగు సంవత్సర ఆరంభ వేళ అన్ని వర్గాల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధి హామీ పనుల్లో రూ.4.33లక్షల అక్రమాలు

- రూ10,90వేల రికవరీకి పీడీ ఆదేశం
- సిబ్బందిపై రూ.1.07 వేలు ఫైన్లు
- రూ.3కోట్ల పనులపై ఏపిడితో విచారణకు ఆదేశం
- ఉపాధిసిబ్బంది కి షోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలంలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అవకతవకలపై సామాజిక తనిఖీలు జరిగాయి. బృందం బట్టబయలు చేసింది. శనివారం ఎం పీడీవో కార్యాలయం ఆవరణలో డ్వామా పీడీ బి.సుధాకర్ అధ్యక్షత 2023-24 ఆర్థిక సంవత్సరంలో 26కోట్ల 22 లక్షల 19వేల 983 రూపాయల పనులకు సంబంధించిన ఉ. పాధి హామి ప్రజావేదిక జరిగింది. ఉపాధిపనుల్లో మాస్టార్లు లేకపోవడం, పనులు కొలతల్లో తేడా చనిపోయిన వారికి మాస్టర్లు వేయడం వంటి వాటి ద్వారా 4కోట్ల 33 లక్షల వరకు ఉపాధిహామీ నిధులు దుర్వినియోగం అయినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. మేఘవరంలో 40లక్షలు,నం తబొమ్మాళిలో 17 లక్షల పనులకు సంబందించిన మస్తర్లు గల్లంత య్యారని తెలిపారు. మాస్టర్లు గల్లంతుపై ఏపీవో నర్సింహమూర్తి ఈసీ ధర్మారావు, పీల్అసిస్టెంట్ కృష్ణమూర్తిలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాస్టర్లు గల్లంతుపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఉపాధి అక్రమాలపై ఉపాధి సిబ్బంది నుండి 10లక్షల 96వేల రికవరీతో పాటు, మరో లక్షా ఏడు వేలు రూపాయిలు ఫైన్ విధించారు. పనులకు సంబంధించి ఏర్పాటు చేయాల్సిన నెంబర్లులు, మొక్కలు ను తిరిగి పురుద్ధరించాలని. అలాగే 3కోట్ల రుపాయిల పనులపై విచారణ జరపాలని ఏపీ శైలజను కొనసాగించారు. ఏపివో నర్సింహమూర్తి ఈసీ ధర్మారావులతో పాటు ఆరుగురు టెక్నికల్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు మేఘవరం, కోటపాడు పంచాయితీల్లో ఎంపిడివో లాగిన్ నుండి వేతనదారుల జాబ్ సిబ్బంది డిలేట్ మరియు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. ఎంపిడివో పాస్‌వర్డ్ సిబ్బంది వద్ద మాత్రమే

బీసీ కార్పొరేషన్ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-మందస: నిరుద్యోగ యువతీ యువకులు బీసీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మందస ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో వెనుకబడిన తరగతుల కులాలకు బీసీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందస మండలానికి 110 మంది లబ్ధిదారులు గుర్తించాలని ప్రభుత్వం నిర్దేశించిందని ఆయన తెలిపారు. బీసీ కార్పొరేషన్ రుణాలు మంజూరు కోసం 478 మంది ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు. కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులతో కార్యాలయం కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు బ్యాంకు మేనేజర్లు, ఉద్యోగులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

ఇళ్లు తొలగించి పేదలపై కక్షసాధింపు తగదు

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : తిలక్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: పేదలకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లను రాజకీయ కక్షతో కూల్చివేత తగదని, అధికారులు, కూటమి నాయకులు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైయస్సార్సీపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం కోటబొమ్మాలి మండలం ఎలమంచిలి గ్రామంలో వీరఘట్టపు రజిని కి జగనన్న కాలనీలో పట్టా ఇవ్వగా, రజని ఆ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించింది. పునాదులు వేయగా రాజకీయ కక్షతో శనివారం తెల్లవారుజామున అధికారులు సమక్షంలో జెసిబి తో కూల్చివేశారు. దీంతో గ్రామాన్ని తిలక్ శనివారం సందర్శించి బాదితులను ఓదార్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పట్టాలో ఇల్లు కట్టుకుంటుంటే. దీనిపై న్యాయపోరాటం చేస్తామని బాధితులకి న్యాయం చేయకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తిలక్ తెలిపారు. బాధితురాలకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున అండగా ఉంటామని ఎటువంటి ఆందోళనకు గురికా వద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, కోటబొమ్మాలి జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, ఎంపీపీ ప్రతినిధి రోణంకి ఉమా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమ సుందర్ రాజు, ఎలమంచిలి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు రామరాజు, గోవిందరావు పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ప్రాథమిక పాఠశాల

విశాలాంధ్ర-పోలాకి: తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభ ను ప్రోత్సహించే సంస్థ "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్" శనివారం పోలాకి మండలం రాళ్ళపాడు ప్రాథమిక పాఠశాల ను సందర్శించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ మేరకు పాఠశాల విద్యార్థులు 118 రసాయన శాస్త్ర మూలకాల పేర్లు చెప్పడం, 20 అంకెల సంఖ్యల వర్గమూలాలు కట్టడం (పై) విలువను 100 స్థానాల వరకు చెప్పడం, 360 డిగ్రీల వరకు త్రికోణమితి విలువలు చెప్పడం, ఎలక్ట్రానిక్ విన్యాసాలు రాయడం, పై తరగతులకు చెందిన అనేక గణిత సమస్యలు సాధించడం తదితర అంశాల లో ప్రతిభ కనబరిచారు. ఇందుకు గాను సంస్థ ప్రతినిధి కె. రామకృష్ణ రాజు విద్యార్థులను అభినందించి పాఠశాల హెచ్.ఎం బంటుపల్లి ధనుంజయ దేవ్ కు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూలు కాంప్లెక్స్ చైర్మన్ లు శ్రీనివాస రెడ్డి సదాశివుని శ్రీనివాస రావు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జి.లక్ష్మి నారాయణ, పాగోటి వాసు, గ్రామ సర్పచ్ బోర సోమేశ్వర రావు, విద్యా కమిటీ ఛైర్మన్ చక్క సింహాచలం, ఉపాధ్యాయులు రాడ సురేష్, పావన మూర్తి, తండ్యాల జనార్ధన్, సి.ఆర్. పి సీతారాం గ్రామ పెద్దలు హాజరై విద్యార్థులను అభినందించారు.

తాగునీటి ఎద్దడిని తీర్చిన ఎమ్మెల్యే ఎంజీఆర్

కొనియాడిన ప్రజలు

విశాలాంధ్ర -హిరమండలం: మండల కేంద్రమైన హిరమండలం మేజర్ గ్రామ పంచాయతీ లోని గాంధీ నగర్ వీధిలో ప్రజలు గత 40 సంవత్సరాలుగా నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు గత వారం రోజులు క్రితం సమస్యపై అధికారులతో పరిశీలించగా అదనపు పైప్ లైన్ ద్వారా గాంధీనగర్ ప్రజలకు ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్య శనివారం పరిష్కారమైంది. దీనిపై స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కు హరతులు పట్టి అపర భగీరదుడు మన ఎమ్మెల్యే ఎం జి ఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టీడీపీ కార్యకర్తలు తదితరులుఎమ్మెల్యే వెంట ఉన్నారు.

టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అపశృతి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం కొత్తపేట గ్రామంలో శనివారం జరిగిన టీడీపీ 43వ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. టీడీపీ కార్యకర్త బడే.ధనరాజుకు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వెంటనే అక్కడ ఉన్న టిడిపి కార్యకర్తలు ధనరాజును పూండిలో గల ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే మండల టీడీపీ నాయకులంతా కలిసి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధనరాజ్ ను పరామర్శించారు.

పేదల అభ్యున్నతికి ఆవిర్భవించిన పార్టీ టీడీపీ

తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన నేత ఎన్టీఆర్ : మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రజా అభ్యున్నతి సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పేద బడుగు, బలహీన వర్గాల వారికి ఉన్నత స్థానాన్ని తీసుకువెళ్లే ఘనత టిడిపి దని, పార్టీని స్థాపించి తెలుగువారి గొప్పతనం చాటి చెప్పి, తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన మహానేత నందమూరి తారక రామారావు అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టిడిపి వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏడు రోడ్ల కూడలి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ టిడిపి క్రమశిక్షణ కు మారుపేరని, ప్రజలు అభ్యున్నతికి టిడిపి కట్టుబడి ఉందన్నారు. టిడిపి సభ్యుడు అంటే సమాజం లో గౌరవం పెరుగుతుందని, పార్టీ ఆవిర్భవించిన ఆశయాలకు అనుగుణంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని కోరారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో , జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ అధ్యక్షతన శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ కీలక పాత్ర పోషిస్తుందనీ, తెలుగువారి మునగడ, తెలుగు వారి ఆత్మ అభిమానం, తెలుగు వారి గౌరవం ఉన్నత స్థాయికి తీసుకువెళ్లే పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. పేదవారి కి నాడు కిలో రెండు రూపాయలు బియ్యం అందించే ఘనత ఎన్టీ రామారావుది అని అటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలిపారు. అంతకుముందు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పార్టీ కార్యకర్తల నాయకులతో ఊరేగింపుగా సెవెన్ రోడ్ జంక్షన్ కు వచ్చి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అందవరపు జయంతి, మాదారపు వెంకటేష్, చౌదరి బాబ్జి, మెండ దాసు నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఎమ్మెల్యే మామిడి ఘన నివాళులు

విశాలాంధ్ర-హిరమండలం/ పాతపట్నం: ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలును శనివారం నియోజకవర్గం లో ని 5 మండలాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం పాతపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంపాతపట్నం లో టీడీపీ జెండా ఎగురువేసి కేక్ ను కట్ చేసి. స్వర్గీయ నందమూరి తారకరామారావు కి ఘనంగా పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, టీడీపీ నాయకులు కార్యకర్తలతో కలసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోవిందరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం బడుగు బలహీన వర్గాల కోసం,ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీయని, పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీ రామారావు కి మాత్రమే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీడీపీ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర-పోలాకి: తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి మరియు మాజీ కేంద్రమంత్రి వర్యులు కింజరాపు ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించి నాయకులకు, కార్యకర్తలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడి ఆకలి నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ప్రజాసంక్షేమం కోసం జన్మించిన గొప్ప ప్రజాస్వామిక ఉద్యమం తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. పేదవారి ఆకలి తీరాలని, సామాజిక న్యాయం జరగాలనే ఉద్దేశంతో స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని కొనియాడారు. రెండురూపాయలకే కిలో బియ్యం అందించి సంక్షేమ పాలనకు నాంది పలికి "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు" అని నినాధించి, వెనుకబడిన బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా అక్కున చేర్చుకున్న జననేత అన్న ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం ఈదులవలస జిఎస్ఆర్ కళ్యాణమండపం లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీకి సేవలందించిన వారికి మొమెంటో, శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు, నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నీటి సంఘం సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్‌చార్జు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం ఆధ్వర్యంలో వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవంను కవిటి మూడు రోడ్ల జంక్షన్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద 43 వ టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్,టిడిపి మండల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిటి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల పార్టీగా గుర్తింపు పొందిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని పార్టీ స్థాపించన ఏడాదే అధికారాన్ని చేజిక్కించుకున్న ఏకైక పార్టీ తెలుగుదేశమని అన్నారు.అలాగే మండలంలో బెజ్జిపుట్టుగ, సహలాలపుట్టుగ, బి.జి.పుట్టుగ, జల్లుపుట్టుగ గ్రామాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కవిటి నుండి ఇచ్ఛాపురం వరకు బైకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో... మండలంలోని బెజ్జిపుట్టుగ లో మాజీ జెడ్పిటిసి సభ్యుడు పొందల కృష్ణారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చేతుల మీదగా టిడిపి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బి విజయ్ కష్ణ,పి మురళి, నారాయణమూర్తి, ఢిల్లీసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బి.జి. పుట్టుగలో... మండలంలోని బి.జి.పుట్టుగ గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం గోనప సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూడి రామారావు,తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్ కు సన్మానం

విశాలాంధ్ర-పలాస: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ ను రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు మరియు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ, శ్రీకాకుళం శాసనసభ్యులు శంకర్ లు ఘనంగా సత్కరించారు. అలాగే పలాస టిడిపి కార్యాలయంలో పలాస నియోజకవర్గంలో సినియర్ టిడిపి నాయకులు పలాస మండలం బ్రాహ్మణతర్లా యర్ర శిమ్మన్న, మందస మండలం, హరిపురం, సింగుపురం పాపారావు, పలాసకు చెందిన అంబటి కృష్ణమూర్తి, వజ్రపుకొత్తూరు మండలం, గరుడబద్ర గ్రామానికి చెందిన కోనేరు ఆదినారాయణలను ఘనంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, లోడగల కామేష్ యాదవ్, గురిటి సూర్యనారాయణ, దువ్వాడ శ్రీకాంత్, గాలి కృష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, చిన్ని, దడియాల నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు దివంగత ముఖ్యమంత్రి, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలు వేశారు.

విద్యాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి : ఎమ్మెల్యే ఈశ్వరరావు

విశాలాంధ్ర-రణస్థలం: విద్యాభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాలుగు మండల ఎస్ఎంసీ చైర్పర్సన్ తో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఈఆర్) మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మి నారాయణ మూర్తి మరియు నాలుగు మండలాల ఎంఈవో లతో సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ గత ప్రభుత్వం తీసుకువచ్చిన లోపభూయిష్టమైన జీవో నెంబర్ 117 ను రద్దు చేసి, ప్రస్తుత విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు 5 రకాలైన పాఠశాలలను అభివృద్ధి చేయుటకు పీపీ1, పీపీ 2, ఫౌండేషన్ బీపీఎస్, మోడల్ ప్రైమరీ మరియు ఉన్నత పాఠశాలలు కొత్త విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని, కొత్త విధానాన్ని అర్థం చేసుకోని సహకరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడి కొత్త విద్యా విధానాన్ని రూపొందించారన్నారు. దానిని పరివేక్షించి ఉపాధ్యాయ సంఘాల తో కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించారని, కాబట్టి తల్లి దండ్రులు వారి వారి బిడ్డల విద్యోన్నతి కొరకు కొత్త విధానాన్ని స్వాగతించాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్‌డీసీ, నాలుగు మండలాల ఎంఈవో లతో ఎస్ఎంసీ చైర్ పర్సన్స్ కూడా మిట్లాడి కొత్త విద్యా విధానాన్ని గురించి మట్లాడారు.

గర్భిణి అనుమానాస్పద మృతి

దోషులను కఠినంగా శిక్షించాలి: మృతురాలు తండ్రి

విశాలాంధ్ర-కవిటి: తల్లిదండ్రుల కన్నా ప్రేమించినవాడు గొప్పగా భావించి తల్లిదండ్రుల మాటను కొట్టి ప్రేమించిన వ్యక్తిని పెళ్లి చేసుకొని కొంతకాలానికి పండంటి ఆడబిడ్డను జన్మనిచ్చింది. అనంతరం కాపురంలో భర్తతో అవమానాలు భరించి చివరికి భర్త కాలేయముగా మారి భర్త చేతిలోనే హత్యకు గురైంది అంటూ మృతురాలు తండ్రి బోడయ్య రోదిస్తున్న తీరు అందరిని కలవర పెడుతుంది.ఈ ఘటనపై తండ్రి బోడయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆర్. కరాపాడు గ్రామానికి చెందిన కొంతల దిలీప్ అదే గ్రామానికి చెందిన మీనాక్షి(26) ప్రేమించుకొని ప్రేమ వివాహం చేసుకున్నారు.వీరికి మూడేళ్ల పాప కూడా ఉంది. అయితే భార్యాభర్తల మధ్య అనుమానంతో తరచూ చిన్న చిన్న గొడవలు జరిగేవి. ఈ నేపద్యంలో ఐదు నెలల గర్భవతి అయిన మీనాక్షి ను ఆమె భర్త దిలీప్ శుక్రవారం ఆసుపత్రికి తీసుకువెళ్లాడు.తిరిగి వస్తున్న సమయంలో ఊరు పొలిమేర వద్ద ఆమె తలపై ఇనుప రాడ్డు తో బలవంతంగా పొడిచి, గొంతు నలిమి,గర్భవతిఅని చూడకుండా మారణాయుధాలతో దాడి చేశారని అక్కడినుండి తన అల్లుడే బండి పై సగం తోవలో బండి పై నుండి తోసేసి దగ్గరలో ఉన్న కాలనీ గేట్ వద్దకు తన అల్లుడు దిలీప్ చేరుకొని మూర్ఛపోయినట్లు నటించాడని ఈ విషయాన్ని చూసిన స్థానికులు అతని ముఖంపై నీళ్లు చల్లి విషయాన్ని స్థానికులు తెలుసుకొని తన భార్యపై ఎవరో అగంతకులు దాడి చేస్తున్నారని చెప్పడంతో ఘటనా స్థలానికి వెళ్లి చూడగా ఎవరూ లేరని, దిలీప్ ఒంటిపై గాయాలు కూడా లేవని స్థానికులు చెప్పారని తండ్రి బోడయ్య వివరించారు. తన అల్లుడు దిలీప్ ఈ హత్యకు కారణమని బోడయ్య ఆరోపించారు. దాడి కేసులో తీవ్ర గాయాల పాలవగా సోంపేట గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మీనాక్షి తండ్రి బోడయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై రవివర్మ కేసు నమోదు చేశారు. హతురాలు భర్త కొంతాల దిలీప్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీఐ చిన్నమ నాయుడు,ఎస్సై రవివర్మ ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పేదవాడి ఆకలి నుండి పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో పేదవాడి ఆకలి నుండి పుట్టిన పార్టీ, తెలుగుదేశం పార్టీ అని, ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ(ప్రజా నదన్) కార్యాలయంలో టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా ఎమ్మెల్యే, రమణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ పతాకాన్ని కార్యకర్తల నడుమ ఎగుర వేశారు. అనంతరం ఎమ్మెల్యే, రమణమూర్తి టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, నందమూరి తారక రామారావు విగ్రహానికి, దివంగత మాజీ కేంద్ర మంత్రి, కింజరాపు ఎర్రంనాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక విప్లవమని, ప్రజా సంక్షేమం కోసం పుట్టిన గొప్ప ప్రజాస్వామిక ఉద్యమం తెలుగుదేశం అని పేర్కొన్నారు. పేదవారి ఆకలి తీరాలని, సామాజిక న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతో ఎన్టీఆర్ పార్టీని స్థాపించి, రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి, సంక్షేమ పాలనకు నాంది పలికారన్నారు. వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాలకు ఆర్ధికంగా, రాజకీయంగా, సామాజికంగా అక్కున చేర్చుకున్న జననేత, మన అన్న ఎన్టీఆర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంఛార్జ్, బగ్గు అర్చన, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, వార్డ్ మెంబర్లు, బతకల సంతోషి, బోయిన సతీష్, గొలివి రామారావు, టిడిపి నాయకులు, ధర్మాన తేజ్‌కుమార్, గొద్దు చిట్టిబాబు, కింజరాపు రామారావు, బెవర రాము, పూతి రమణ, సరిపల్లి మధు, కోల రాము, అడపా చంద్రశేఖర్, జామి వెంకటరావు, పీస కృష్ణ, బలగ భారతి, పుచ్చల కల్పన, కన్నేపల్లి ప్రసాద్, దుంగ స్వామిబాబు పాల్గొన్నారు.

మహీంద్రా హోమ్ ఫైనాన్స్

కార్పొరేట్ ఆఫీస్: యూనిట్ నెం.203, అమిత్ బిల్డింగ్, పిరమల్ అగస్త్య, కార్పొరేట్ పార్క్ అగ్నిమాపక దళం స్టేషన్ ఎదురుగా కమని జంక్షన్, L.B.S. మెయిన్, కుర్లా (పశ్చిమ) ముంబై - 400 070

రీజనల్ కార్యాలయం: H.No.54-15-1/2D, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, NH-5వ రోడ్డు, విజయవాడ-520008

బహిరంగ ప్రకటన - ఆంధ్రప్రదేశ్ రీజియన్ లో 3 బ్రాంచీలు మూసివేయు & మెర్జిచేయు బ్రాంచీలు

మేము 30-06-2025 వ తేదీ నుండి ఈ క్రింద తెలిపిన బ్రాంచీలు మూసివేస్తున్నామని తెలియజేయుచున్నాము

మూసివేయు బ్రాంచి	మెర్జికాబోయే బ్రాంచి
కావలి బ్రాంచి: 1వ అంతస్తు, డోర్ నెం.10-15-35 & 35ఎ, షాపు నెం.318ఎ, 318బి, 314ఎ, 314బి, జిడి కాంప్లెక్స్, ఎబియం కాంపౌండ్, కావలి-524201	డోర్ నెం.16-11-886, మొదటి అంతస్తు, వరదారుపల్లి, అయ్యప్ప గుడి సెంటర్ దగ్గర, ఫ్లైఓవర్ బ్రిడ్జి, మాస్టర్ కాలని, మినీ బైపాస్ రోడ్, నెల్లూరు, నెల్లూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-524004
టెక్కలి బ్రాంచి: గ్రౌండ్ ఫ్లోర్, డోర్ నెం.1-11, ఆర్టిసి డిపో బిల్డింగ్ ఎదురు, పాత యన్‌హెచ్5 రోడ్, టెక్కలి-532 201	సర్వే నెం.307/2, విశాఖ 'ఎ' కాలని, యస్‌బిఐ ఎదురు, రామలక్ష్మణ బ్రాంచి, పెద్దపాడు రోడ్, శ్రీకాకుళం, శ్రీకాకుళం (జిల్లా), ఆంధ్రప్రదేశ్-532001
దెందులూరు బ్రాంచి: 1వ అంతస్తు, కెవికె కాంప్లెక్స్, మెయిన్ రోడ్, పాత గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, దెందులూరు-534 432	డోర్ నెం.23బి-5-93/1, సవిత్రు కాంప్లెక్స్, డా॥ ప్రభావతి హాస్పిటల్ రోడ్, ఆర్.ఆర్.పేట, ఏలూరు, ఏలూరు (జిల్లా), ఆంధ్రప్రదేశ్-534002

పైన సూచించిన తేదీ తర్వాత పైన తెలిపిన 3 బ్రాంచీల కార్యకలాపములు నిలిపి వేయబడినవని ఖాతాదారులు అందరికి తెలియజేయునది ఏమనగా అన్ని సదుపాయములు అనగా లోన్, ఇఎంఐ చెల్లింపులు మొ॥ వాటి కొరకు పై తెలుపబడిన మెర్జిచేయబడిన బ్రాంచిల యందు సంప్రదించగలరు.

తేది: 31-03-2025 అధీకృత అధికారి, మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

పులి దాడిలో మృతి చెందిన ఆవు దూడ యజమానికి ఎక్స్‌గ్రేషియో అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : శనివారం పాతపట్నం మండలం,తీమర గ్రామానికి చెందిన బైరి లక్ష్మణరావు అనే రైతు ఆవు దూడ గత డిసెంబర్ నెలలో జరిగిన పులి దాడిలో మృతి చెందడం జరిగింది. పులి దాడి చేసి చంపిన విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రభుత్వానికి విన్నవించడంతో శనివారం అటవీ శాఖ అధికారుల సమక్షంలో రూ.15వేలు చెక్కును రైతుకు అందజేశారు. ఎమ్మెల్యే ఎం జి ఆర్ చొరవతో ఎక్స్ గ్రేషియో వచ్చినందుకు రైతుతో పాటు గ్రామస్థులు ఎమ్మెల్యే ఎంజీఆర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రణస్థలం : బడుగు బలహీన వర్గాల కోసమే తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, ఎన్టీఆర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము కోరారు. శనివారం మండలకేంద్రంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్టేట్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము ఆధ్వర్యంలో ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాము మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, పొట్టి శ్రీరాములు, అంబేద్కర్, జ్యోతిబాపూలే వంటి మహాశయులను స్ఫూర్తిగా తీసుకొని 1982లో ఇదే రోజున తెలుగుదేశం పార్టీని కీ.శే.నందమూరి తారక రామారావు స్థాపించారన్నారు. రాజకీయం అంటే అధికారం అనుభవించడం కాదని, ప్రజలకు సేవ చేయడం అంటూ దేశ రాజకీయాలకు సంక్షేమ పాలన నేర్పారని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కేవలం ఓటర్లుగా మిగిలిపోకుండా రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్లారంటూ.. ఇటు పార్టీలోనూ, అటు పాలనలోనూ పదవులు ఇచ్చారని ఆనాటి నుంచి నేటి వరకు తెలుగు ప్రజల ఖ్యాతి, అభ్యున్నతి లక్ష్యంగా, బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. తెలుగు ప్రజల సేవలో నిమగ్నమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇక ముందు కూడా ఇదే అంకితభావంతో తెలుగు ప్రజల బంగారు భవిష్యత్తు కోసం కృషి చేస్తుందని, కులమతాలకు అతీతంగా తెలుగు ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రజక సాధికారక కమిటీ నాయకులు సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, జొన్నాడ భాస్కర్, దమరసింగ్, మహాలక్ష్మ, కోస్థాపాపారావు, సురేష్, రాంబాబు, రామారావు, సూరి రాజు కే లక్ష్మణ్ అది తదితరులు ఉన్నారు.

సైకిల్ పై ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని అన్నగారి విగ్రహానికి నివాళులు అర్పించిన ఎంపీ కలిశెట్టి

చైతన్యరథాన్ని తానే స్వయంగా నడుపుకుంటూ నారువ గ్రామానికి వెళ్ళి "బాబు తో నేను" కార్యక్రమంలో భాగంగా సైకిల్ యాత్ర చేస్తూ పుంగనూరు లో పెద్దిరెడ్డి అనుచరుల చేతిలో ఇబ్బందులకు గురైన తెలుగుదేశం కార్యకర్తలు రామకృష్ణ, రామసూరి, ఆదినారాయణ, సుందర్ రావు, మరియు రమేష్ లకు సైకిళ్లు బహుకరించి... వారికి బట్టలు పెట్టి గౌరవించి నారువ గ్రామస్థులతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ మహోత్సవాలలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కలిశెట్టి అప్పలనాయుడు గారు, "ఎన్టీఆర్ గారి ఆశయాలు, చంద్రబాబు దీర్ఘకాలిక దృష్టి, లోకేష్ యువ శక్తి కలిస్తే టీడీపీ అజేయ మవుతుందన్నారు. ఈ ముగ్గురు నాయకుల స్ఫూర్తితో మీరంతా పనిచేస్తే, రాష్ట్రంలో ప్రజాకర్షక ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పాటు చేయడం ఖాయమని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ ఆదర్శాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,మండల పార్టీ నాయకులు, మాజీ. ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్లు ఎంపీటీసీలు, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొన్నారు.

వివిధ గ్రామాల్లో వేడుకగా టీడీపీ జండా పండగ

విశాలాంధ్ర - కొత్తూరు : తెలుగుప్రజల అభ్యున్నతి కోసం అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 వసంతాలు నిండింది ఈ పండగను ఆ పార్టీ శ్రేణులు కొత్తూరు మండలం లోని పలు గ్రామల్లో ఘనంగా నిర్వహించారు కాటిగూడ, పొన్నూటూరు, కర్లమ్మ కొత్తూరు, గూనబద్ర,, నివగాం, ఆర్ ఆర్ కాలనీ తదితర గ్రామాల్లో టీడీపీ నేతలు ఉదయాన్నే ఒక దగ్గరకు చేరి టీడీపీ జెండా ను ఆవిష్కరణ చేశారు టీడీపీ ఆవిర్భావం, సిఎంలుగా అన్న ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు పరిపాలన ప్రజల్లో రగిలిన చైతన్యం తదితర అంశాలుపై టీడీపీ ముఖ్యా నేతలు మాట్లాడారు.

పి -4 సభకు.. చలో అమరావతి

హిరమండలం/ పాతపట్నం : ఈనెల 30న ఉగాది పండుగ సందర్భంగా తుళ్ళూరు మండలం వెలగపూడిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పీ-4 బహిరంగ సభకు తరలి వెళ్తున్న పాతపట్నం నియోజకవర్గం రైతులు మరియు విద్యార్థులు శనివారం బయలు దేరారు. ఈ కార్యక్రమానికి పాల్గొనడానికి ప్రత్యేకమైన బస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సును పాతపట్నం నియోజవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు జండా ఊపి ప్రారంభించారు.

అవలింగి జెబిటి పాఠశాల ఆధ్వర్యంలో ఆకట్టుకున్న ఉగాది రంగవల్లి

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అవలంగి జెబిటి పాఠశాల ఆధ్వర్యంలో శనివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా రంగవల్లి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ పర్వదినాలు మన సంప్రదాయాలను ఆచరించడమే పాఠశాల ప్రధాన లక్ష్యమని పాఠశాల వ్యవస్థాపకులు జోగు మహంతి మోహన్ గాంధీ తెలిపారు. ఆదివారం జరగబోయే ఉగాది పర్వదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. శనివారం పాఠశాల ఆవరణలో వేసిన రంగవల్లి ని పలువురు తిలకించి అభినందించారు.

అడ్డ పనసీ కార్యాలయంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - జలుమూరు : సారవకోట మండలం అడ్డ పనస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలుగుదేశం పుట్టిందని అన్న ఎన్టీఆర్ ఆశయాలు దేశానికే ఆదర్శమని అన్నారు. ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకట రమణ, ఆ పార్టీ నేతలు మూకళ్ళ చిన్నయ్య, సురవరం తిరుపతిరావు, పట్ట ఉమామహేశ్వరరావు, ఇప్పిలి ఆంజనేయ ప్రసాద్, గొల్లంగి సింహాచలం, సవలాపురం మురళీమోహన్రావు పలువురు నేతలు పాల్గొన్నారు.

నాటు సారా ప్రాణాలకే ప్రమాదం

విశాలాంధ్ర - కవిటి : నాటు సారా తాగడం వలన ప్రాణాలకే ప్రమాదమని ఎక్సైజ్ సీఐ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం కవిటి మండలం అగ్రహారం, కొజ్జిరియా గ్రామాల్లో నవోదయం-2పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారిలో త్రాగడానికి పనికిరాని నీటిని, తినడానికి పనికిరాని బెల్లం, అమోనియా, యురియా, నిరుపయోగమైన బ్యాటరీలో కార్బన్, పొడి వంటి హానికరమైన పదార్థాలను వినయోగిస్తారని దాన్ని త్రాగడం ప్రాణాలకు హానికమని తెలిపారు. దాని వలన కలిగే దుష్పరిమాణాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కెఎన్‌వైకు ఘన నివాళి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రముఖ సంపాదకులు, రచయుత, సాహితీవేత్త కె.ఎన్.వై. పతాంజలికు డా.బీఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఘన నివాళులు అర్పించింది. కె.ఎన్.వై. జయింతి సందర్భంగా ఆయన చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి, పతాంజలి పలు రంగాలకు చేసిన సేవలను కొనియాడారు. విభాగపు అధ్యాపకులు డా. ఆర్. తిరుపతిరావు, డా. జి. లీలావరప్రసాద్, డా. వై.డి. రామదాస్ తదితరులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దలు పాటు పాత్రికేయ వృత్తిలో పతాంజలి నెలకొల్పిన విలువలు, చేసిన సామాజిక, సాహితీ రచనలు తెలుగు నాట చెరగని ముద్ర వేశాయని అన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి తరం కొనసాగించాలన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాలిలో శనివారం ఘనంగా ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతబొమ్మాలి మండలం తెలుగుదేశం అధ్యక్షులు, పార్టీ ప్రధాన కార్యదర్శి జీరు భీమారావు, రెడ్డి అప్పన్న మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేదల పాలిట పెన్నిధి అని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రజల పార్టీ అని అన్నారు. అంతకుముందు సంతబొమ్మాలిలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెండ అప్పారావు, కుశెట్టి కాంతారావు, సూరాడ ధనరాజు, చల్ల జగ్గారావు, అల్లు రమేష్, ఆరంగి వసంతరావు, పంగ అసిరి నాయుడు, పరపటి రాజశేఖర్ రెడ్డి, సూరాడ రాయుడు, సూరాడ దాసరాజు, బాడన రమణమ్మ, సుగ్గు స్వరూప రెడ్డి, కర్రీ విష్ణుమూర్తి, కూచెట్టి భాను ప్రకాష్, బెండి అరుణ్ కుమార్, ఎన్ని గౌరనాయుడు, టంకాల రామారావు, ఎన్ని శ్రీకాంత్ చింతాడ భీమారావు, ఎస్ ఎల్ నాయుడు, వజ్జ ప్రభాకర్ రావు, బుచ్చ మురళి, ఎన్ని చక్రధరరావు, వారాధి చంటి, దుమ్ము ప్రాణాప్రతాప్, పుక్కల్ల శ్రీనివాసరావు, శ్రీరంగం రాజులు, మోదీ రామచంద్రరావు, షవ్వాన ప్రసాదరావు, చిన్ను రవి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - మందస : మందస మండలంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం మందస, హరిపురం బాలిగాం జంక్షన్ లలో రామన్న, లచ్చన్న విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లోహరిబంధ, నల్లబడ్లూరు, కొత్తపేట, గొల్లలపాలెం, సువర్ణపురం గ్రామాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన, ప్రముఖ పారిశ్రామికవేత్త జీకే నాయుడు, జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య ,తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బమ్మిడి కర్రయ్య , మామిడి తాతారావు డొంకూరు. తిరుపతి, రాజాన మహేష్, గార కృష్ణారావు, బైరిశెట్టి గున్నయ్య, పుల్ల వాసు, మరియు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొత్తూరు : తెలుగుదేశం పార్టీ 43వ దినోత్సవం సందర్భంగా కొత్తూరు మండల కేంద్రంలో కొత్తూరు మండల పార్టీ జెండాను కొత్తూరు సర్పంచ్ ప్రతినిధి పడాల లక్ష్మణ్ రావు టీడీపీ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా సీని యర్ తెలుగుదేశం నాయకులైనటు వంటి తెలుగుదేశం పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాటలు గాంధీని శాలువా కప్పి సన్మానించారు అలాగే సీనియర్ తెలుగుదేశం కార్యకర్త పెద్దిన పెద్దిన కులశేఖర ఆళ్వార్‌ను కూడా సన్మానం చేశారు. ఈ కార్య క్రమంలో కొత్తూరు సీనియర్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు టీ తిరుపతిరావు, చోడవరపు రాము, చోడవరపు వెంకటరమణ ముగితి కృష్ణారావు లక్ష్మణరావు ఆశపు గణేష్, చోడవరపు లోకేశ్వరరావు, పాలవలస గోవిందరావు,చోడవరపు జోగి నాయుడు, లోతు గడ్డ జనార్దన్ రావు లంకవలస రామారావు, గేదెల లింగం నాయుడు, కొవ్వాడ రామారావు, గోడ బండి మహేశ్వరరావు, బేవర జోగి నాయుడు, లంక సన్యాసిరావు, కోడూరు జగదీశ్వరరావు, అలిబిల్లి రవి, చోడవరపు గోవిందరావు, శేషపు వెంకటరమణ, గ్రామ ప్రజలు అభిమానులు పాల్గొన్నారు

బ్యాంక్ ఖాతా నెంబర్లు ఇతరులకు ఇవ్వద్దు
కాశీబుగ్గ సీఐ సూర్యనారాయణ

విశాలాంధ్ర - పలాస : బ్యాంక్ ఖాతా నెంబర్లను ఇతరులకు ఇవ్వద్దని కాశీబుగ్గ సిఐ సూర్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో క్రికెట్ బెట్టింగ్ చేసేవారు ఈ క్రికెట్ బెట్టింగ్ కోసం తెలియని అమాయకుల బ్యాంక్ ఖాతా నెంబర్ ను తీసుకొని వారికి ఆ అకౌంట్ వాడుకున్నందుకు రోజుకు కొంత మొత్తం సొమ్ము చెల్లించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు.ఆ అకౌంట్ ద్వారా బెట్టింగ్ చేసేవారు మొత్తం లావాదేవీలు చేస్తున్నారని, ఇలాంటి అనధికార లావాదేవీలను బ్యాంకులు ద్వారా జరుగుతున్న వాటిని పోలీస్ లు గమనిస్తున్నారని తెలిపారు.డబ్బులకు ఆశపడి ఎవరు కూడా వారికి సంబంధించిన బ్యాంకు ఖాతా నెంబర్ వివరాలను ఇతరులకు ఇవ్వొద్దన్నారు. బెట్టింగ్ అనేది నేరమని ఈ బెట్టింగ్ ఉచ్చులో ఇరుక్కొని బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇలా డబ్బులకు ఆశపడి బ్యాంకు ఖాతా నెంబర్లను ఇచ్చే వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

విద్యార్థికి అభినందన

విశాలాంధ్ర - కవిటి : జాడుపూడి ఆర్ఎస్ లోని శ్రీ విజేత స్కూల్ విద్యార్థిని విద్యాశ్రీ సాహు జవహర్ నవోదయ వెన్నెలవలస పాఠశాలలో 6వ తరగతి ప్రవేశానికి ఎంపికైన సందర్భంగా శనివారం విద్యార్థినికి ఎంఈవో ధనుంజయ మజ్జి అభినందించారు. ఈ కార్యక్రమంలో తండ్రి రమేష్ సాహు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

విద్యార్థులు విద్యార్థి దశ నుండే ప్రణాళికలు రచించుకోవాలి

విశాలాంధ్ర - మెలియాపుట్టి : విద్యార్థులు విద్యార్థి దశనుండే ప్రణాళిక యుత్వంగా ముందుకు సాగి అన్ని రంగాలలో ముందుండి పది మందికి ఆదర్శం కావాలని మండల విద్యాశాఖ అధికారులు ఎస్. దేవేందర రావు, ఎం.పద్మనాభంలు అన్నారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో నలంద పబ్లిక్ స్కూల్లో శనివారం ఉగాది వేడుకలతో యాన్యువల్ ఫంక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ విశిష్టతను తెలియజేస్తూనే నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో విద్యాబుద్ధులతో పాటు ఆటపాటలు తదితర అన్ని రంగాలలో క్రమశిక్షణతో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు లింగాల సంజీవరావు మాట్లాడుతూ భవిష్యత్తులో అనుసరించవలసిన మార్గాలను విద్యార్థులకు తెలియపరిచారు. నలంద పాఠశాల ప్రిన్సిపాల్ జేజేఎస్ ప్రతాప్ మాట్లాడుతూ మా నలంద పాఠశాలలో మంచి విద్యను అందించడంతో పాటు అన్ని రంగాలలో వారు ముందుండేలా నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలియజేస్తూనే ఇటీవల కాలంలో ప్రభుత్వం నిర్వహించిన అబాకస్ పోటీలలో మా పాఠశాల విద్యార్థులు వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మూడు దశాబ్దాల కాలంగా మమ్మల్ని ఆదరిస్తూ మా పాఠశాల ఉన్నతికి సూచనలు, సలహాలు అందిస్తు ముందుకు నడిపిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్యాధికారిణి డాక్టర్ గ్రీష్మ, విశ్రాంత ఉపాధ్యాయులు ఎన్ని నూకయ్య మాస్టారు, యేచ్చిన రాజమోహన, అనేక అంశాలను మాట్లాడారు. ఆధ్యాత్మిక గురువు దుంప అప్పారావు భగవద్గీత ఆలాపన చేశారు. లింగాల సంజీవరావు, యెన్ని నూకయ్య, యేచ్చిన మాస్టారులను సన్మానం చేసి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, వక్తలతోపాటు ఏఎస్ఐ అప్పన్న, సర్పంచు ప్రతినిధి వాసు, ఎంపీటీసీ ప్రతినిధి జైముని రావు, మాజీ సర్పంచ్ దుక్క చాణిక్య రెడ్డి, పోస్ట్మాస్టర్ తులసి కృష్ణ, జోష్టుల త్రినాధ రావు, ఉపాధ్యా యులు, హరినాథ్, మురళీమోహన్ పాత్రో, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిలైట్‌కు ఐతమ్ విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - టెక్కలి : ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాలలో 2025 విద్యా సంవత్సరం పూర్తిచేసిన సిఎస్ఈ, ఐటి, సిఎస్ఎం. ఈసిఈ, ఈఈఈ విభాగాలకు చెందిన 21 మంది విద్యార్థులు అత్యదిక ప్రతిభ కనపరచి ప్రముఖ డిలైట్ సాఫ్ట్వేర్ కంపెనీకి ఉద్యోగాలకోసం ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వీరికి వార్షిక వేతనంగా రూ.4.5 లక్షల వేతనం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో అంకిత భావంతో విధులు నిర్వహించి తల్లితండ్రులకు, విద్యాసంస్థకు మంచిపేరు తీసుకురావాలని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, హెచ్ఓడీలు, టిపిఒ డాక్టర్ ఎం.ఎన్.వి.ఎస్.ఎస్. కుమార్ తదితరులు విద్యార్థులకు అభినందించిన వారిలో ఉన్నారు.

నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు
జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్ కణితి కిరణ్ కుమార్

విశాలాంధ్ర - టెక్కలి : తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న టెక్కలి, కోటబొమ్మాలి, సంతబొమ్మాలి, నందిగాం తెలుగు ప్రజలందరికీ జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ తెలుగు నూతన సంవత్సరం అందరికీ కొత్త ఉల్లాశాన్ని, ఉజ్వల భవిష్యత్తును తీసుకురావాలని కిరణ్ కుమార్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరం అన్ని వర్గాల ప్రజలకు శాంతి, శ్రేయస్సు, సంతో షాన్ని కలిగిస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. మార్పునకు ప్రత్యేక అయిన విశ్వావస నామ సంవత్సర ఉగాది మీ అందరి జీవితాలలోకి సానుకూల మార్పులని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆత్మవిశ్వాసాన్ని అలంబనగా చేసుకుంటే, ప్రతి కొత్త ప్రయాణం ఎప్పుడూ ఆశాజనకంగానే ఉంటుందన్నారు. అలాంటి ప్రతి ప్రయత్నానికి ఉగాది లాంటి ఓ రోజును ప్రారంభంగా తీసుకోవాలని, మార్పు దిశగా ముందుకు సాగే క్రమంలో ఉగాదిని ఆహ్వానించాలని కోరారు.

ఘనంగా ముందస్తు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - కవిటి : మండల కేంద్రంలోని ఎస్విజే విద్యా సంస్థలు,శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రామయ్యపుట్టుగలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్కు, కవిటి సర్పంచ్ పి.లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు బి రమేష్కు ఉగాది పచ్చడి తినిపించారు. ఎస్విజే విద్యాసంస్థలలో... మండల కేంద్రమైన ఎస్వీజె విద్యాసంస్థలలో ముందస్తు ఉగాది వేడకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భగవతి కృష్ణ శర్మ పంచాంగ శ్రవణం గావించారు.ఈ సందర్భంగా ప్రముఖ కవులు,అధ్యాపకులు అయినటువంటి భగవతి కృష్ణ శర్మ,మొర్రి గోపి,గోవిందరావు తమ తమ కవితలతో విద్యార్దులను,అధ్యాపకులను అలరింపచేశారు.అనంతరం కవులకు సాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్విజె విద్యాసంస్థల చైర్మన్ బెందాళం ప్రసాదరావు తెలుగు భాష గొప్పతనం,ఔన్నత్యాన్ని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి జోష్,బి.ఝాన్సీ, ప్రధాన అధ్యాపకులు జగ్గారావు,తెలుగు అధ్యాపకులు జనార్దన్, ప్రసాద్, ఇతర అధ్యపక సిబ్బంది పాల్గొన్నారు.

జీవనోపాధి మెరుగునకే నూతన రుణ ప్రణాళిక

విశాలాంధ్ర - మందస : స్వయం శక్తి సంఘాల్లో మహిళల కుటుంబ జీవనోపాదుల మెరుగుకే నూతన రుణ ప్రణాళిక 2025.26 అని, దీనిని సక్రమంగా వినియోగించుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని వెలుగు ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ ఆదేశాల మేరకు మహిళా స్వయం శక్తి సంఘ సభ్యులందరికీ వార్షిక క్రెడిట్ మరియు జీవనోపాదుల ప్రణాళికను తయారు చేసుకోవడానికి అదే సంఘాల నుండి చురుకైన విద్యావంతులు,సంఘాల పట్ల అవగాహన మరియు సేవాభావం ఉన్న వారిని ఎన్యుమరేటర్లుగా గుర్తించి వారికి యాన్యువల్ క్రెడిట్ అండ్ లైవ్లీ వుడ్ యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. శనివారం మండల ప్రత్యేక అధికారి జి.శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘానికి జియో ఫ్యాన్సింగ్ చేయించి సేర్ప్ ఆదేశాల మేరకు సభ్యులందరికీ ఫేస్ రికగ్నిజేషన్ యాప్ లో నమోదు చేయించాలని తెలిపారు. ప్రతి సంఘ సభ్యురాలు కుటుంబ ప్రస్తుత ఆదాయ పరిస్థితిని గుర్తిస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వారికి కావలసిన జీవనోపాధి కోసం ఎంత రుణం కావాలనే అంశాన్ని నిర్ధారించవలసి ఉన్నట్లు వివరించారు. ఈ ప్రణాళిక సక్రమంగా చేసిన ఎన్యూమేరేటర్లకు వారి పని తీరు ఆధారంగా భవిష్యత్తులో సంఘాలకు ఆడిట్ చేసే కమ్యూనిటీ ఆడిటర్లుగా నియమించి శిక్షణ ఇచ్చిన తరువాత వారికి కొన్ని గ్రామ సంఘాల బాధ్యతను అప్పగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సవరకాంతమ్మ ,అందరు క్లస్టర్ కోఆర్డినేటర్లు,వి.వో.ఏలు, గ్రామ సంఘాల నుంచి ఎంపికైన ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

మహిళా సంఘ సభ్యులకు పెట్టుబడి రుణాలు

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మహిళ సంఘ సభ్యులకు పెట్టుబడి రుణాలు అందజేస్తామని, వాటిని ఉపయోగించుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని ఏరియా కోఆర్డినేటర్ చింతాడ రామ్మోహన్ అన్నారు. శనివారం మండల సమాఖ్య కార్యాలయం 2025-26 సంవత్సరం నకు సంబంధించి స్వయం సంఘ సభ్యులకు వార్షిక అప్పులు, మరియు జీవనోపాదుల ప్రణాళికుల తయారీపై వివోఏ లకు, ఏన్యూమరేటర్ లకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా కో ఆర్డినేటర్ చింతాడ రాంమోహన్ మాట్లాడుతూ,సంఘ సభ్యులకు అవసరమైన సమయంలో వారి జీవనోపాదులు ఏర్పాటుకు, వారి కుటుంబ అవసరాలకు కావలసిన పెట్టుబడికి ఋణం, జీవనోపాదులు ప్రణాళిక తయారు చేయుటకు మొబైల్ యాప్ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ సభ్యురాలికి తన అప్పు నిల్వ ఎంత ఉన్నది రాబోయే సంవత్సరంలో తనకు, తన కుటుంబ సభ్యులకు జీవనోపాదులు ఏర్పాటుకు, కుటుంబ అవసరాలకు కావలసిన పెట్టుబడి రుణ వివరాలు మొబైల్ యాప్ లో ఎన్యూమరేటర్స్ అవగాహన కల్పించి, వివరాలు నమోదు చేస్తారని తెలిపారు. ఈ సమావేశం లో ఎసి చింతాడ రాంమోహన్, మండల ఏపీఎం గొడబ ప్రసాదరావు,ఏపీఎం ఈశ్వర్,సీసీలు, రేణుక, హరిప్రియ, వెంకటరమణ వివోయేలు, ఏనుమరేటర్స్, అకౌంటెంట్ మీనా పాల్గొన్నారు.

ఘనంగా దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - మెలియాపుటి : దేశం పార్టీ ఆవిర్భవించి 43 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మండలంలో గ్రామ గ్రామాల్లో ఆ పార్టీ నాయకులు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. దేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి తదుపరి తెలుగుదేశం పార్టీ జెండా శనివారం నాడు ఆవిష్కరించారు. మెలియాపుట్టి మండల కేంద్రంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, పీహెచ్సీ మాజీ చైర్మన్ బస్వ భాస్కర్ రావుల ఆధ్వర్యంలో పార్టీ జెండా వేరువేరుగా ఆవిష్కరించారు. వసుంధరలో మాజీ మండలధ్యక్షులు సలాన మోహన్ రావు, బందపల్లి గ్రామంలో మాజీ మండల ఉపాధ్యక్షులు దినకర్ లతో పాటు మండలంలో ప్రతి గ్రామాల్లో ఆయా నాయకుల ఆధ్వర్యంలో దేశం పార్టీ జెండా పార్టీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలు నక్కల సీతయ్య రెడ్డి, దుక్క జోగారావు రెడ్డి, నరసింహ పాత్రో, కాళ్ళ రామ్మూర్తి, మాదుగుల బుచ్చిరాజు తదితరులను దుశ్శాలువాలతో కప్పి ఘనంగా సత్కరించి మెమెంటోలను అందించారు.

మహిళా ప్రాంగణంలో శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని ఎన్టీఆర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, మహిళా సాధికారిత కేంద్రం (మహిళా కేంద్రం)లో అర్హులైన ఆసక్తి గల నిరుద్యోగ మహిళలకు ఉపాధికి శిక్షణ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా మేనేజర్ పైల విమల శనివారంలో ఓ ప్రకటనలో తెలిపారు. హెటల్ మేనేజ్మెంటు, కంప్యూటర్ స్కిల్స్, సాఫ్ట్స్కిల్స్, ఇంగ్లీష్ కోర్సులో శిక్షణ పొందేందుకు పదో తరగతి ఉత్తీర్ణులైన 18-36 ఏళ్ల లోపు గల మహిళలు అర్హులని చెప్పారు. 4 నెలల శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 89788 20079, 93306 77966కు సంప్రదించాలన్నారు.

పేదలపై కక్షసాధింపు తగదు

- ఇల్లు తొలగింపు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: పేదలకు ప్రభుత్వం ఇచ్చిన కాలనీ ఇళ్లను రాజకీయ కక్షతో కూల్చివేత తగదని, అధికారులు, కూటమి నాయకులు చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని వైసిపి టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ అన్నారు. శనివారం కోటబొమ్మాళి మండలం యలమంచిలి గ్రామంలో వీరఘట్టపు రజిని కి జగనన్న కాలనీలో పట్టా ఇవ్వగా రజని ఆ స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించింది.పునాదులు వేయగా రాజకీయ కక్షతో శనివారం తెల్లవారుజామున రెవెన్యూ, పోలీస్ అధికారులు సమక్షంలో జెసిబి తో కూల్చివేశారు. అయితే విషయం తెలుసుకున్న తిలక్ శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి బాధితులను ఓదార్చారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పట్టాలలో ఇల్లు కట్టుకుంటుంటే మంత్రి అచ్చన్నాయుడు ప్రోత్సాహంతో ఇళ్ళు కూల్చివేయడం అమానవీయ చర్యని తిలక్ మండిపడ్డారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని బాధితులకు న్యాయం చేయకుంటే కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని తిలక్ తెలిపారు. బాధితురాలికి వైసీపీ పార్టీ తరఫున అండగా ఉంటామని ఎటువంటి ఆందోళనకు గురికావద్దని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, కోటబొమ్మాళి జడ్పిటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, ఎంపీపీ ప్రతినిధి రోణంకి ఉమా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు సంపతిరావు హేమ సుందర్ రాజు, యలమంచిలి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు కమిటీ రామరాజు, గోవిందరావు పలువురు సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సర్వే సభ సమావేశం నుండి వాకౌట్ చేసిన సభ్యులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం సాధారణ సర్వే సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ అట్ల సరోజనమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్సీ నర్తు రామారావు అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కేటాయింపు, అభివృద్ధి కార్యక్రమాలు, గౌరవ వేతనాలు ఇతర అంశాలపై జెడ్పిటిసి దువ్వాడ వాణి వివిధ శాఖల అధికారులు హాజరై శాఖపరమైన అంశాలను వివరించారు. ఎలాంటి కార్యక్రమాలకు గాని, పనులు చేసిన నిధులు బకాయిలు గాని ఎలాంటి విషయాలు కూడా తెలియపరచడం లేదని మండిపడ్డారు. ఈ మేరకు సమావేశం ప్రారంభమైన కొంత సమయానికి సమస్యలపై అధికారులకు వినతిపత్రం అందించి సభ్యులు సమావేశాన్ని బహిష్కరించారు. అనంతరం సర్వే సభ సమావేశం నుండి నిరసన తెలుపుతూ సభ్యులు సమావేశం నుంచి దువ్వాడ వాణి, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు వాకౌట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ లక్ష్మీబాయి, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితర సభ్యులు ఉన్నారు.

ఆనందమోహన్ కు ఉగాది పురస్కారం

విశాలాంధ్ర-పొందూరు: స్థానిక నవతా గ్రంథాలయం 26వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో ఎ.పి.జెన్కో పూర్వ సంచాలకులు బాసా ఆనందం మోహనరావుకు ఉగాది పురస్కారాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని గ్రంథాలయ అధ్యక్ష, కార్యదర్శులు పమ్మిన కూర్మారావు,అట్ల మణిభూషణరావు తెలిపారు.ఆ రోజు సాయంత్రం 6గంటలకు గ్రంథాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు అట్ల మల్లిఖార్జునరావు, సర్పంచ్ రేగిడి లక్ష్మి, విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు కె.వి.రమణారావు తదితర ప్రముఖులు పాల్గొంటారు.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-ఆమదాలవలస: శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ ఆముదాలవలస అం దర్ తమిల్ సమీపంలో శుక్రవారం రాత్రి గుర్తుతె లియని రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందినట్లు జి అర్ పి ఎస్ ఐ ఎం మధుసూదనరావు శనివారం తెలి పారు. మృతుడు శ్రీకాకుళం పట్టణం గూనపాలెం కు చెందిన జల్లిన లీల రమణ రావు (49) గా గు ర్తించినట్లు తెలిపారు. మృతుడు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడని, ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం తన ఇంటి నుండి బయలుదేరి వచ్చా రని, రాత్రి సమయం కావస్తున్న ఇంటికి రాకపో వడంతో కుటుంబ సభ్యులు మృతుని ఫోన్ లోకే షన్ ఆధారంగా ఆముదాలవలస అండర్ ట్రాక్ రైల్వే లైను పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తిం చారు. మృతదేహం రమణారావు దిగా గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో జి ఆర్ పి ఎస్ ఐ మధుసూదనలో ఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ట్రాక్ దాటుతుండగా ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చునని భావిస్తున్నారు. మృ తుని భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకి అందజేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు జిఆర్పిఎస్సై తెలిపారు.

సామాజిక తనిఖీ బృందం డబ్బులు వసూళ్లు సరికాదు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఉపాధిపనులు తనిఖీకి వస్తున్న సామాజిక తనిఖీ సిబ్బంది కొందరు ఉపాధిసిబ్బంది నుండి డబ్బులు వసూళ్ళ చేస్తున్నటు తన దృష్టికి వచ్చిందని ఇటువంటి పనులు ఉంచివి కావని డోమాపీడీ సుధాకర్ అన్నారు. ఉపాధి సిబ్బంది ఎవరికీ మమూళ్ళు ఇవ్వనక్కరలేదని అలా ఇచ్చే సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.ఉపాధి సిబ్బందినుండి డబ్బులు వసూలు చేస్తున్న సామాజిక తనిఖీ బృందాన్ని జిల్లాలో సామాజిక తనిఖీకి రానివ్వనని సిబంది తీరుపై ఎస్ఆర్పి తిరుపతిరావు ముందే అసహనం వ్యక్తం చేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు

విశాలాంధ్ర-నరసన్నపేట: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని లయన్స్ క్లబ్ అధ్యక్షులు, రమణ సాహు అన్నారు. శనివారం స్థానిక శ్రీ పైడితల్లి అమ్మవారు ఆలయంకు వెళ్ళే రహదారికి ఇరు వైపులా లయన్స్ క్లబ్కు చెందిన ప్రతినిధులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అధ్యక్షులు, రమణ సాహు మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన అనేక ప్రయోజనాలు మానవాళికి లభ్యమవుతాయని, ముఖ్యంగా గాలి, నీరు, వాతావరణం కలుషితం కాకుండా స్వచ్ఛమైన వాతావరణంలో మనిషి జీవించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పూణ్ణ రంగనాథ్, పొట్నూరు రమేష్, సాయిరాం పాల్గొన్నారు.

రోడ్డున పడనున్న విద్యుత్ మీటర్ రీడర్లు...

విశాలాంధ్ర-సోంపేట: సుమారు 15 సంవత్సరాలుగా విద్యుత్ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన మీటర్ రీడర్లుగా పని చేస్తున్న అనేక మంది అతి త్వరలో రోడ్డున పడనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా డిజిటల్ విద్యుత్ మీటర్లును ఏర్పాటు చేయడంతో ఇకపై వీరి ఉపాధికి గండి పడనుంది. దీంతో వీరంతా కొన్ని నెలలుగా ఆందోళన చెందుతున్నారు. డిజిటల్ మీటర్ల ఏర్పాటుతో వినియోగదారులు మొబైల్ రీచార్జ్ మాదిరిగా ముందుగానే అడ్వాన్సు చెల్లింపులు ఆన్లైన్ ద్వారా చేసుకోవల్సి ఉంటుంది. ప్రతి నెలా మీటర్ రీడర్లు బిల్లులు తీసి వినియోగదారులకు అందించాల్సిన డ్యూటీలు ఉండవు. వీరి బతుకులకు గండి పడే అవకాశాలు ఉండడంతో వీరంతా నెలలుగా విద్యుత్ శాఖలో ఉన్నతాధికారులను, ప్రజాప్రతినిధులను కలిసి మొర పెట్టుకుంటున్నప్పటికి ఏ ఒక్కరు వినిపించుకునే పరిస్థితి లేదు. వీరు చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోంపేట సబ్ డివిజన్పరిధిలో గల మీటర్ రీడర్లు శనివారం సోంపేటలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న నేపథ్యంలో తమకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై యాజమాన్యం దృష్టికి పలుమార్లు విజ్ఞప్తి చేసినా సమస్య పరిష్కారం లేకపోవడంతో ఏప్రిల్ 1వ తారీఖు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మీటర్ రీడర్లు సమ్మె బాట పట్టనున్నట్లు వెల్లడించారు. ప్రత్యామ్నాయ ఉపాధిలో భాగంగా మీటర్ రీడర్లలో ఐటిఐ అర్హత ఉన్నవారిని షిఫ్ట్ ఆపరేటర్లుగాను, స్కిల్డ్ వర్కర్లుగాను, కంప్యూటర్ ఆపరేటర్లుగాను అటెండర్లు, వాచ్మెన్లు, డ్రైవర్లు బ్రేక్ డౌన్ గ్యాంగ్ తదితర అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ విద్యుత్ మీటర్ రీడర్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

హిందూ ధర్మాలు పాటించటం మన బాధ్యత

విశాలాంధ్ర-నరసన్నపేట: హిందూ ధర్మాలు, సాంప్రదాయాలు పాటించటం మన బాధ్యతని, తద్వారా మన సంస్కృతిని కాపాడుకోగలమని డిగ్రీ తెలుగు అధ్యాపకులు, డా.జి.రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పి.జి కళాశాలలో ముందస్తు ఉగాది వేడుకలు తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్, శాంతి హేమ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు, డా.రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ తెలుగువారు నూతన సంవత్సర వేడుకలు ఉగాది పండుగతో ప్రారంభించాలని, బ్రహ్మీ ముహర్తాన నిద్రలేచి, నువ్వులనూనె వ్రాసుకొని, అభ్యంగన స్నానమాచరించి, ఇష్ట దైవానికి పూజలు చేసి, నూతన వస్త్రధారణ చేసి, పంచాంగ శ్రవణం వినాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, డా.పి.అన్నాజీరావు, ఢిల్లేశ్వరరావు, పవిత్ర, పల్లవి, రెయ్యమ్మ, పరమేశ్వరరావు, నాగరాజు, త్రినాధ్ పాల్గొన్నారు.

భారీ వృక్షం తొలగింపుతో గ్రామస్తుల ఆగ్రహం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆమదాలవలస మండలం పొన్నంపేట గ్రామానికి వెళ్లే రహదారిలో ఊర చెరువు గట్టుపై ఉన్న భారీ వృక్షాన్ని గ్రామానికి చెందిన వ్యక్తి తొలగించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో మందికి నీడనిచ్చే ఈ వృక్షాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన వ్యక్తి తన సొంత లాభం కోసం తొలగించా రు. జెసిబి తో తొలగించడంతో అటు పక్కగా ఉన్న కొబ్బరి చెట్లు కూడా పూర్తిగా నేల కోరిగాయి. ఎటు వంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెట్టును జెసిబి తో తొలగించారని గ్రామస్తులు మండిపడు తున్నారు. ఊర చెరువు గట్టుపై ఉన్న ఈ వృక్షం ఎందరికో నీడని ఇచ్చేదని ఎందుకు తొలగించారని ఆ వ్యక్తిని నిలదీయడంతో మీ దిక్కున చోట చెప్పు కొండి అంటు గ్రామస్తులపై విరుచుకుపడినట్లు వారు ఆవేదన చెందారు. చెరువు గట్లు చుట్టూ చెట్లను నాటాలని ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. అంతేకాకుండా చెట్లను నాటి సంరక్షించాలని అప్పుడే ప్రజలకు ప్రాణవాయువు అందుతుందని ప్రభుత్వం మాటలు లెక్కచేయకుండా ఇలా తొల గించటం అక్రమం కాదా అని గ్రామస్తులు ప్రశ్నిస్తు న్నారు. వృక్షాలను నాశనం చేసే ఇటువంటి వారిపై తక్షణమే అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-పొందూరు: మండలంలో టిడిపి ఆవిర్భవ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పొందూరు, తాడివలస, గోకర్ణపల్లి, లోలుగు, బురిడీ కంచారం, కింతల్లి, కనిమెట్ట, తోలాపీ, రాపాక, కొంచాడ, తండ్యామ్ గ్రామాలలో టిడిపి పతాకవిష్కరణ చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలల వేసి జై జైలు పలికారు. పొందూరు మండల కేంద్రంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగ నాయకులు ఆధ్వర్యంలో మహారాజ మార్కెట్ ఆవరణలో పార్టీ పథాకవిష్కరణ జరిపారు. తెలుగుదేశం అధినేత నందమూరి తారక రామారావు త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాలలో మండల జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు మండల పార్టీ అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహన్, సిఫాన శ్రీ రంగనాయకులు, శేషగిరి నాయుడు, బలగ శంకర భాస్కర్, వండాన మురళీకృష్ణ,చోళ్ల శ్రీనివాసరావు, కాలెపు శ్రీనివాసరావు, అనకాపల్లి శ్రీనివాసరావు, దండా రవికుమార్, మద్దిల శ్రీనివాసరావు, పోలాకి బాలకృష్ణ, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

అవలింగ నీలమణి దేవాలయంలో వసంత రాత్రులు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం అవలింగి గ్రామంలో కొలువైయున్న శ్రీ నీలమణి దేవి ఆలయ ప్రాంగణంలో ఉగాది పర్వదినం నుండి శ్రీరామనవమి వరకు వసంత నవరాత్రులు జరుపుటకు నిర్ణయించినట్లు ఆలయ అర్చకులు చల్లపల్లి భాస్కర్ ఆచారి తెలిపారు. ఈ తొమ్మిది రోజులు అమ్మకు అలంకరణలు నిరంతరం పూజా కార్యక్రమాలు జరుపుతామని వారు తెలిపారు. భక్తులు యావన్మంది పాల్గొని అమ్మ ఆశీస్సులు అందుకోవాలని భాస్కరాచార్య కోరారు.

సోంపేటలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు బీన ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆరోగ్యవరం ఆసుపత్రి సమీపంలో ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సహాల నడుమ వేడుకలు జరుపుకున్నారు. మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, చిత్రాడ శేఖర్, రెల్ల శ్రీను, బీన ఈశ్వరరావు, పొందూరు రాజు, దున్న జోగారావు, దూసి మధు, కాంచన రాఘవదాసు, ధర్మారావు, మద్దు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్లలో తెదేపా వ్యవస్థాపక ఆవిర్భావ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదే అధ్యక్షుడు బెండు మల్లేశ్వరరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు, పార్టీ నేతలు వావిలపల్లి రామకృష్ణ, పైడి ముఖలింగం, గాలి వెంకటరెడ్డి, మెండ రాజారావు, మూకళ్ల భాస్కరరావు, బోర శ్రీనివాసరావు, పైడి అన్నంనాయుడు, గట్టెం శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

చౌదరి బాబ్జీకి సత్కారం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: జిల్లా తెదేపా మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత చౌదరి నారాయణమూర్తి (బాబ్జీ)కి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా శ్రీకాకుళం నగరంలో శనివారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేతుల మీదుగా సన్మానించారు. పార్టీ ఆవిర్భావం నుంచి వివిధ హోదాల్లో పనిచేసిన బాబ్జి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం, నరసన్నపేట శాసనసభ్యులు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

అధునాతన సాంకేతికతో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి : ఎస్పీ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: మారుతున్న కాలానికి అనుగుణంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆకలింపుచేసుకుని వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. ఎచ్చెర్ల సాయుధ పోలీసు మైదానంలో శనివారం ఏఆర్ సిబ్బందికి పునశ్చరణ తరగతుల ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిర క్షణలో పోలీసు విభాగానికి సాయుధ దళం వెన్నుముఖగా నిలుస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యంపై దృష్టిసారించి ప్రతి రోజూ తప్పనిసరిగా వ్యాయామం చేయాలన్నారు. వీఐపీల భద్రత, ఫైరింగ్, మాబ్ ఆపరేషన్, వ్యక్తిత్వ వికాసం, మాస్ డ్రిల్, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్టు చెప్పారు. సాయుధ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కేవీ రమణ, డీఎస్పీ శేషాద్రి, ఆర్ఐ, ఆర్ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా కేసులో ద్విచక్ర వాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కంచిలి మండలంలో శనివారం నిర్వహించిన నాటుసారా దాడుల్లో రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని 180 లీటర్ల నాటుసారాతో ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ సీఐ కె.బేబీ అందించిన సమాచారం మేరకు కంచిలి మండలం గోకర్ణపురం గ్రామ సమీపంలో నాటుసారాతో వెళ్తున్న నువాగడ కాలనీకి చెందిన గురుప్రసాద్ను, అలాగే ఒడిశాకు చెందిన సుధీర్ ప్రధాన్ను బొనమాళి గ్రామం వద్ద అరెస్ట్ చేశారు. అలాగే నాటుసారా సరఫరా చేస్తున్న ముగ్గురు ఒరిస్సా వ్యక్తులను, జె.నారాయణపురంనకు చెందిన కాళ్ల చిరంజీవి, బొనమాళికి చెందిన గనప భీమారావులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ సీఐ శ్రీనివాసవరావు, మొబైల్ సీఐ జి.వి.రమణ, ఎస్సై సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

ముద్దాడపేట పాఠశాలలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండలంలోని ముద్దాడపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉగాది సంబరాలను నిర్వహించారు. ఉగాది పచ్చడిలో ఉండే షడ్రుచులను, పంచాగ శ్రవణం తదితర వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డేపల్లి విజయమ్మ వివరించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తులతో, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పైడి శ్రీరామ్మూర్తి, సీహెచ్ గోవిందరావు, యుఎస్ ప్రసాదరావు, ఎ.నర్మద పాల్గొన్నారు.

మాకన్నపురంలో ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు స్వగ్రామమైన మాకన్నపురంలో శనివారం టీడీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టి రామారావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎం.నాగేశ్వరరావుతో పాటు ఎంఎన్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మద్దు కోదండరావు, శ్యామలరావు, కోదండరావు, దీర్ఘారావు, వల్లభరావు, చిరంజీవి, పలువురు మహిళలు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

అర్బన్ సిఐ అంబటి విజయ్ కుమార్

విశాలాంధ్ర-టెక్కలి: మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని అర్బన్ సీఐ అంబటి విజయ్ కుమార్ అన్నారు. పోలీస్ శాఖ ఆదేశాల మేరకు సంకల్పం కార్యక్రమంలో భాగంగా మండలంలో పెద్ద బ్రాహ్మణ వీధి ప్రజలకు రహదారి భద్రతపై, మహిళల రక్షణపై, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలుపై, అవగాహన కార్యక్రమాన్ని సీఐ విజయ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రహదారి భద్రతలు పాటించకపోవడంతో రహదారి ప్రమాదాలతో అనేకమంది మృతి చెందుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతలు పాటించాలని, వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మైనర్ కు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. అలాగే చైన్స్ స్నాచింగ్, సైబర్ మోసాలు ఈ మధ్య ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మత్తు పదార్థాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, ఈ మధ్య కాలంలో ఎక్కువమంది మాదకద్రవ్యాలను ఉపయోగించి అనారోగ్యపాలై మృతి చెందుతున్నారని తెలిపారు. కొంతమంది దాన్ని వ్యసనంగా, కొంతమంది ఆనందం కోసమని, లేదా క్షణిక ఆనందం కోసమని లేదా రకరకాల పరిస్థితులను తట్టుకోలేక ఇటువంటి వ్యసనాలకు లోబడుతున్నారని, మాదక ద్రవ్యాల పై ప్రతి ఒక్కరూ.. దూరం ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఎవరైనా ఇటువంటి మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేయడం కూడా చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలా మరికొన్ని వాటిపై వీధి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- వివిధ పంచాయతీలలో పండగ వాతావరణం.
- జై తెలుగుదేశం.. జై ఎన్టీఆర్ అంటూ టిడిపి శ్రేణులు నినాదాలు.
- ప్రతి పంచాయతీలో టిడిపి పార్టీ జెండా ఆవిష్కరణ.

విశాలాంధ్ర-టెక్కలి: టిడిపి పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండలంలో ఉన్న ప్రతి పంచాయతీలో శనివారం పండగ వాతావరణం నెలకొంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు ఆధ్వర్యంలో వివిధ పంచాయతీలతో పాటు టెక్కలి పార్టీ కార్యాలయంలో తెలుగువారి ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. టిడిపి పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారిని గుర్తించి వారికి ఒక పార్టీ ఉండాలనే ఉద్దేశంతో స్థాపించిన టిడిపి పార్టీ గొప్పతనాన్ని గురించి వివరించారు. అనంతరం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జై తెలుగుదేశం... జై జై తెలుగుదేశం.. జై ఎన్టీఆర్.. జై జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు తీశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి రావు,మట్ట పురుషోత్తం %ఒ% సుందరమ్మా, మామిడి రాము,కోళ్ల లవకుమార్, ఇప్పిలి జగదీష్,మెండ దమయంతి, రెయ్యి ప్రీతీష్ చంద్ర,దల్లి ప్రసాద్ రెడ్డి,ధోని బుజ్జి,పేర మురళి, ప్రఫుల్ల పరిడ, బడే జగదీష్, బెహర కాళీ, కొనారి శ్రీను, పొన్నాడ రాజారావు, కోరాడ రాంప్రసాద్,బంగారు ఆదినారాయణ, ఊర్లపు సాయికిరణ్, బొడ్డేపల్లి లచ్చు, కిరణ్, తోట రాజశేఖర్, గండేటి భీమారావు, ఐతి జానికి రావు, ఎండ భీమారావు, కోటారీ పండా, మనోజకుమార్ బెహర, పినిమింటి ఎర్రయ్య,మల్లిపెద్ది మధు,మరియు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు జర్జాన రాంజీ

విశాలాంధ్ర-టెక్కలి: తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలో ఉన్న తెలుగు ప్రజలందరికీ టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జన రాంజీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పండగ మీకు సుఖ సంతోషాలను సౌభాగ్యాలను కలిగించాలని ఆశిస్తున్నట్లు అన్నారు. మార్పునకు ప్రత్యేక అయిన విశ్వావస నామ సంవత్సర ఉగాది మీ అందరి జీవితాలలోకి సానుకూల మార్పులని తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నానని ఆత్మవిశ్వాసాన్ని అలంబనగా చేసుకుంటే, ప్రతి కొత్త ప్రయాణం ఎప్పుడూ ఆశాజనకంగానే ఉంటుందన్నారు. అలాంటి ప్రతి ప్రయత్నానికి ఉగాది లాంటి ఓ రోజును ప్రారంభంగా తీసుకోవాలని, మార్పు దిశగా ముందుకు సాగే క్రమంలో ఉగాదిని ఆహ్వానించాలని కోరారు. ప్రజల జీవితాలలో అన్ని అంశాలలోనూ కొత్త ఏడాది కొత్త సంతోషాలను నింపాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.

సోంపేటలో దొంగలు హల్చల్

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట పట్టణంలో శుక్రవారం అర్ధరాత్రి రెండు ఇళ్లల్లో చొరబడి దొంగలు హల్చల్ చేశారు. విజయదుర్గ అమ్మవారి గుడి ఎదురుగా విజయదుర్గా నగర్లో ఎవరూ లేని సమయంలో ఖాళీగా ఉన్న రెండు ఇళ్లల్లో చొరబడ్డారు. రెండు ఇళ్లల్లో వస్తువులను చిందర వందర చేసి వెళ్లినట్లు స్థానికులు శనివారం ఉదయం గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోంపేట ఎస్సై లొవరాజు, సిబ్బంది, ఇతర అధికారులు వచ్చి పరిశీలించగా కొద్దిపాటి నగదు మాత్రమే దొంగిలించబడినట్లు తెలిసింది. ఇతరత్రా విలువైన వస్తువులేమీ చోరీకి గురి కాలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వైస్ ఛైయిర్పర్సన్ పై అనర్హత వేటుకు కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : శనివారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆశక్తికర అంశం చోటుచేసుకుంది. కమీషనర్ ఎన్. రమేష్ సమన్వయంతో ఛైయిర్పర్సన్ పిలక రాజలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భాగంగా జారీ చేసిన టేబుల్ అజెండా కాక రేపింది. మున్సిపల్ వైస్ ఛైయిర్పర్సన్ లాభాల స్వర్ణమణిని అనర్హురాలిగా పేర్కొంటు పొందిపర్చిన అంశంతో సమావేశం ప్రత్యేకతను సంతరించుకుంది. లాభాల సర్వమణి తరచుగా ఫిర్యాదులు చేస్తూ, సమాచార హక్కు చట్టం ద్వారా ధరకఖాస్తులు చేస్తూ ఆ వ్యవస్థలను దుర్వినియోగం చేయడంతో పాటు విధి నిర్వాహణలో విఫలమై య్యారని అందుకు గాను పురపాలక చట్టం 1956 సెక్షన్ 16(1)(ఏ)(ఏఏఏ)అనుసరించి ఆమె సభ్యత్వాన్ని రద్దు చేసే అంశాన్ని అజెండా ద్వారా సభ్యుల దృష్టికి తేవడంతో వైస్ ఛైయిర్పర్సన్ ఒక్కసారిగా ఖంగుతిన్నారు. అందుకు సంబంధించి టి.పి.ఎస్ వివరాలను సభ్యులకు తెలిపారు. అనధికార నిర్మాణాలపై ఆర్.టి.ఐ ద్వారా ధరఖాస్తులు చేయడం, ఫిర్యాదులు చేయడం ద్వారా తరచుగా స్వలాభం పొందుతున్నారని, అటువంటి ఫిర్యాదులతో అధికారులకు పని భారం పడుతుందని ప్రధానంగా ప్రస్తావించారు. పట్టణంలో టాక్సీ స్టాండ్ వద్ద ఇటీవల ఎలక్ట్రికల్ పోల్ తొలగింపు సందర్భంలో పాడైన షెడ్డు పునరుద్ధరించుకున్న సందర్భంలో నిరాధార ఆరోపణలతో పాటు, ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో జరిగిన నిర్మాణంపై అధికారులు నోటీసులు జారీ అనంతరం నిర్మాణదారులు ప్రభుత్వ అనుమతులు లోబడి నిర్మాణాన్ని చట్టబద్ధంగా మార్చుకున్నా, ఆ విషయాన్ని వైస్ ఛైయిర్పర్సన్కు తెలియజేసినప్పటికీ తరచుగా ఫిర్యాదులు చేసి పరిపాలనా భారాన్ని కల్గిం చారని, గత రికార్డులను అనుసరించి ఆమె తరచుగా సమాచార హక్కు చట్టం ధరఖాస్తులు ఫిర్యాదులతో వివాదాలకు కారణంగా నిలిచారని, ప్రజా ప్రయోజనాలకు కాకుండా ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని సమాచారహక్కు చట్టాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నారని నిర్ధారించుకుని ఫిబ్రవరి 25న ఆమెకు నోటీసు జారీ కాగా అందుకు ఆమె ప్రత్యుతరాన్ని కూడా పంపారని, ఈ నేపథ్యంలో ఆమె సమాజానికి ఉపయో గపడని వ్యక్తిగా ప్రకటించడం ద్వారా ఇలాంటి పరిస్థితులను భవిష్యత్లో నిరోధించవచ్చనే భావనతో కౌన్సిల్ అజెండాలో పొందుపర్చినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ అంశాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ఆమోదించామని ప్రకటించగా, వై.సి.పికి చెందిన కొద్ది మంది మాత్రమే తిరస్కరించారు. దాంతో అంశాన్ని ఆమోదిస్తూ కౌన్సిల్లో ఛైయిర్పర్సన్ ప్రకటించారు.

కక్ష సాధింపు వ్యవహారం : వైస్ ఛైయిర్పర్సన్ లాభాల స్వర్ణమణి

తనపై ఆసత్య ఆరోపణలతో కుట్రపూరితంగా వ్యవహరించి టేబుల్ అజెండా రూపంలో అంశాన్ని సమావేశం దృష్టికి తీసుకురావడాన్ని బట్టి కక్ష సాధింపు చర్యగా బహిర్గతమైందని వైస్ ఛైయిర్పర్సన్ లాభాల స్వర్ణమణి ఆరోపించారు. సమావేశపు సాధారణ అజెండాలో అంశాన్ని పేర్కొని కౌన్సిల్ సభ్యులు చర్చించుకునేందుకు తగిన సమయం ఇవ్వని రీతిలో ఛైయిర్పర్సన్ అధికారులు కుమ్మక్కై ఏకపక్షంగా వ్యవహరించారని ఆమె వాపోయారు. కనీసం ఓటింగ్ కూడా నిర్వహించలేకపోయారని అన్నారు. తాను ఖచ్చితంగా న్యాయపోరాటంలో విజయం సాధిస్తానని ఆమె అన్నారు.